

హైదరాబాద్ వార్త

# మౌళిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేస్తున్నాం

## - రేఖ యాదగిరి



**నార్సింగి, నవంబర్ 3, ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీలో మౌళిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేస్తున్నామని చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి పేర్కొన్నారు. గురువారం వట్టినాగులపల్లి, వివేకానంద నగర్ కాలనీలో రూ.2.కోట్ల 86.లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్ల పనులను వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రేఖ యాదగిరి మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేసి చూపిస్తున్నామని తెలిపారు. మౌళిక వసతులైన సీసీ రోడ్లు, భూగర్బ డ్రైనేజి, వీధి దీపాలు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు, స్మశాన వాటిక వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే అహర్నిషలు కృషి చేస్తున్నామని వివరించారు. గౌలిదొడ్డి, వివేకానందనగర్ కాలనీ, వట్టినాగులపల్లి ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయని, ఇక్కడ మౌళిక వసతులు కల్పించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని వివరించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని చైర్ పర్సన్ రేఖ యాదగిరి తెలిపారు. గండిపేట్ టీఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ ఎంపిటిసి, సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు గొల్ల నాగేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, కౌన్సిలర్‌లు యాదమ్మ, విజేత యాదవ్, సునీత గోపాల్, సంతోష్, తిరుపతయ్య పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు మహర్దశ

### రూ. 699 కోట్ల అంచనా వ్యయంతో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు కార్యాచరణ

### నాలుగు దశల్లో స్టేషన్ భవనాల కూల్చివేతకు రంగం సిద్ధం

### వరల్డ్ క్లాస్ రైల్వేస్టేషన్‌గా సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి

**తార్నాక, నవంబర్ 3, ప్రభాతవార్త :** ప్రపంచస్థాయిలో ప్రయాణికులకు సౌకర్యాలు, మెరుగైన సదుపాయాలను అందించేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి చేసేందుకు కార్యాచరణను రూపిందించింది. నిజాం కాలం హయాంలో ప్రారంభించిన ఈ స్టేషన్ ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా నేడు అభివృద్ధి చేసేందుకు రైల్వే ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా రూ. 699 కోట్ల అంచనా వ్యయంతో స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. దీంతో స్టేషన్‌కు మహర్దశపట్టనుంది. స్టేషన్ అభివృద్ధిలో భాగంగా స్టేషన్ భవనాలను నాలుగు దశల్లో కూల్చివేయనున్నారు. ఈ పనులను డిసెంబర్‌లో చేపడుతారు. అభివృద్ధి పనులను 36 నెలల కాలవ్యవదిలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. 10వ నెంబర్ ప్లాట్ ఫాంవైపు భవనాలను యధాతంగా ఉంచి మిగిలిన పాత భవనాలను కూల్చివేయనున్నా రు. జీప్లస్ 3 అంతస్తులతో ఉత్తరం వైపు కొత్త స్టేషన్ భవనం, జీప్లస్ 3 అంతస్తులతో దక్షిణం వైపు భవనాన్ని నిర్మించనున్నారు. పై మార్గం నుంచి ప్రయాణికులు బయటకు వెళ్లేందుకు స్కై కన్కోర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఎస్కలేటర్లు, లిఫ్టులను ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణికులు విశ్రాంతి తీసుకోవడానికి ప్రత్యేక వసతులు, గదులను ఏర్పాటు చేస్తున్నారు. స్టేషన్‌కు ఉత్తరం వైపు మల్టీలేవల్ పార్కింగ్, సుమురు 1000 కార్లనును పార్కు చేసేందుకు వీలుగా అండర్ గ్రౌండ్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. విషాలమైన విశ్రాంతి గదులు, అధికారుల కార్యాలయాలు, స్టాళ్లతో పాటు 4 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను కూల్చి తిరిగి నిర్మించనున్నారు. మెట్రో స్టేషన్‌ల స్కైవేత్ అనుసంధానం చేస్తూ నడిచి వెళ్లేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్లాట్ ఫాంలను పునరుద్దరించనున్నారు. కాగా ఈ స్టేషన్‌లో రోజుకు 200 రైళ్లను నడుపుతున్నారు. సగటున 1.8లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు సాగిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలు, సదుపాయాలతో స్టేషన్‌ను పెద్ద ఎత్తున అప్‌గ్రేడ్ చేయడానికి ప్రతిపాదించారు.





'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్' ప్రారంభించి వైద్య పరీక్షలు నిర్వహించుకుంటున్న ఆర్టీసీ ఎండి సజ్జనార్

# ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

### - 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్' ప్రారంభించిన సంస్థ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** ఆర్టీసి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ప్రగతి పథంలో పయనిస్తుందని ఆర్టీసి ఎండి సజ్జనార్ అన్నారు. ఆర్టీసి ఉద్యోగుల, కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్' అనే కార్యక్రమాన్ని కాచిగూడ బస్ టర్మినల్‌లో ఆయన ప్రారంభించారు. నెల రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా అన్ని డిపోలలో 50వేల మంది ఉద్యోగులకు సంపూర్ణంగా ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. 2022 నవంబరు మాసాన్ని హెల్త్ అండ్ ఫిట్నెస్ మంత్‌గా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. నెలలో సగటున రోజుకు 1800 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా తగిన కార్యచరణను సిద్ధం చేశామన్నారు. సంస్థ లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్యాల కోసం రూ.2కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని ఆయన తెలిపారు.

కార్పొరేట్ హాస్పిటల్స్ తహారలో తార్నాక ఆర్టీసి ఆస్పత్రిని సూపర్‌స్పెషాల్టి ఆస్పత్రిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని విధులు నిర్వహించాలన్నారు. ఆర్టీసి సంస్థను లాభాల్లో తీసుకురావడానికి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు కృషి పట్టుదలతో పనిచేయాలన్నారు. ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ ఇ.యాదగిరి, హైదరాబాద్ రీజనల్ మేనేజర్ కె.రాజేంద్రప్రసాద్, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు విజయభాను, శ్యామల, సమృత, సూపరింటెండెంట్(ఫైనాన్స్) బి.యాదగిరి, డాక్టర్లు శైలజ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, రూపుల కవిత, సమృత తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎంలో పెట్టాల్సిన నగదుతో పరారైన డ్రైవర్

**చార్మినార్, నవంబరు 3, ప్రభాతవార్త :** ఏటిఎంలో డబ్బులు పెడుతున్న సమయంలో వ్యాన్ డ్రైవర్ నగదుతో వెళ్లి పోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కొంత దూరం వెళ్లిన తర్వాత డ్రైవర్ వ్యాన్‌లో ఉన్న సుమారు రూ.31 లక్షలు తీసుకుని పారిపోయాడు. పరారీలో ఉన్న డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం....నగరంలోని బోరబండ ప్రాంతానికి చెందిన పారూఖ్ (25) డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. రైటర్ సేఫ్ గార్డ్ ఏజెన్సీకి చెందిన భాస్కర్, అశోక్‌లు కన్స్‌గ్రిజ్ సెక్యూరిటి ఏజెన్సీకి చెందిన సెక్యూరిటీ గార్డులు వి.కె.రాయ్, చంద్రయ్యలతో పాటు డ్రైవర్ ఫారూఖ్‌లు కలిసి గురువారం సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో రాజేంద్రనగర్‌లోని కెనారా బ్యాంక్‌కు చెందిన ఏటిఎంలో నగదు పెట్టడానికి వెళ్లారు. వ్యాన్‌లో రూ.37 లక్షల రూపాయలు ఉండగా అందులోంచి రూ.6 లక్షలు ఎటిఎంలో పెట్టడానికి సెక్యూరిటీ గార్డులు పరారైయ్యాడు. డ్రైవర్ కనిపించక పోవటంతో ఈ విషయాన్ని పోలీసులకు సెక్యూరిటీ గార్డులు తెలియజేశారు. ఈ కేసును అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నామని రాజేంద్రనగర్ డిఐ పవన్ కుమార్ తెలిపారు.

# జూపార్కులోని జంతువుల సంరక్షణ కోసం ఏర్పాట్లు ఘురూ..!







**చార్మినార్, నవంబరు 3, ప్రభాతవార్త :** చలి కాలం ప్రారంభం కావటంతో హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులోని జంతువుల సంరక్షణ కోసం జూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జూ పార్కులో ప్రసుత్తం 196 జాతులకు చెందిన రెండు వేల రెండు వందల వివిధ రకాల జంతువులు, పాములు, పక్షులు ఇతర జంతువులు ఉన్నాయి. నిత్యం జూ పార్కు సందర్శకులతో కళకళ లాడుతుంటుంది. పర్యాటకులు ఎంతో ఉత్సాహంతో జూపార్కులోని జంతువులను తిలకిస్తుంటారు. బహదూర్‌పుర శివారులో 1963లో 350 ఎకరాల విస్తీర్ణంలో నెహ్రూ జూలాజికల్ పార్కును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. శీతాకాలం ప్రారంభం కావటంతో చలి పెరుగుతున్నందున జూపార్కులోని జంతువులు చలిని తట్టుకునేందుకు జంతువుల సంరక్షణ కోసం జూ అధికారులు అన్ని చర్యలు చేపట్టారు. జంతువులు ఉన్న ఎన్‌క్లోజర్లు వద్ద వెచ్చ దనం కోసం ప్రత్యేకంగా హీటర్లు నెల కొల్పనున్నారు. అదే విదంగా చల్లని గాలలు లోపలకు ప్రవేశించకుండా ఉండేందుకు గోనె సంచులను కట్టనున్నారు. చలి కాలం సందర్బంగా పులులు, సింహాలు కోసం చెక్కలు ఏర్పాటు చేయనున్నారు. సింహాలు, పులులు కింద కాకుండ చెక్కలు మీద నిద్రిస్తాయి. పక్షుల ఎన్‌క్లోజర్లలో ఆకులు పెట్టనున్నారు. ఆకులతో పక్షులు చలిని తట్టుకునేందుకు గూడులు నిర్మించుకుంటాయి. ప్రస్తుతం జూపార్కులో నాలుగు ఏనుగులు, 21 పులులు, 21 సింహాలు, నాలుగు ఖడ్గ మృగాలు, రెండు దున్న పోతులు, ఏడు అడవి దున్నలు, 11 ఎలుగు బంట్లు, ఆరు జాతులకు చెందిన 25 కోతులు, రెండు జిరాఫీలు, రెండు వందల యాభై దుప్పులు, ముప్పై ఐదు క్రిష్ణ జింకలు, యానభై మొసళ్లు, పలు రకాల తొమ్మిది వందల పై చిలుక పక్షులు, రెండు వందల పాములు ఉన్నాయి. పాములలో మూడు కింగ్ కోబ్రాలు, ఎనిమిది నాగు పాములు, పన్నెండు కొండ చిలువలు కలవు. కాగా జూ పార్కు ప్రతీ రోజు సందర్శకులతో కళకళ లాడుతుంటుంది. శని, ఆదివారాలతో పాటు సెలవు దినాలలో జూపార్కు ఎంతో రద్దీగా ఉంటుంది.

# డ్యూటీలో వున్న పోలీసులపై తిట్ల పురాణం

### - ద్విచక్ర వాహనదారుడికి 15 రోజుల జైలు శిక్ష



**హైదరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** వాహనదారులారా బహుపరాక్...డ్యూటీలో వున్న పోలీసులపై అకారణంగా తిట్ల పురాణం సాగించినా, అడ్డగోలుగా వ్యవహ రించినా అంతే సంగతులు. జరిమానాలతో పాటు జైలు శిక్ష కూడా అనుభవించాల్సి వుంటుంది. బేగంపేట్‌లోని టివోలి జంక్షన్‌లో గత సెప్టెంబర్ ఆరవ తేదీన సాయం త్రం ఆరు గంటల సమయంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎపి29 ఎడబ్ల్యు 0784 ద్విచక్ర వాహనం వచ్చింది. ఈ వాహనాన్ని తనిఖీ చేయగా దీనిపై మూడు పెండింగ్ చలాన్లు వున్నట్లు తేలింది. ఈ సందర్భంగా వాహనాన్ని నడుపుతున్న గడ్డమీది హారిదాస్ పోలీసులతో అకారణంగా గొడవకు దిగడంతో పాటు అసభ్య కర భాషను వాడి తిట్ల పురాణాన్ని అందుకున్నాడు. దీనిపై పోలీసులు ఎంత వారించినా అతను సంయమనం పాటించకుండా బూతు మాటలను మరింత పెంచాడు. పెండింగ్ చలాన్లు కట్టాలని కోరినా వినిపించు కోలేదు. సదరు వాహనదారుడి బూతు పురాణాన్ని అక్కడి పోలీసులు సెల్‌ఫోన్‌లో వీడియో తీశారు. అనంతరం సదరు వా హనదారుడిపై కేసు నమోదు చేసి సికింద్రాబాద్ 14వ స్పెషల్ ఎంఎం కోర్టులో హాజ రు పరిచారు. ఈ కేసును గురువారం నాడు విచారించిన న్యాయమూర్తి పోలీసులను అకారణంగా దూషించిన వాహనదారుడికి 15 రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమానా విధిచారు.

# వాహన వేగానికి బ్రేకులు..!



### - వాహనదారులపై ఇంధనపు భారం
### - డ్రైవింగ్ కన్నా వెయిటింగ్ ఎక్కువ
### - ఒక్కో జంక్షన్‌లో మూడు నిమిషాలు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** నగరంలో వాహనదారుడి సగటు వేగం గంటకు కేవలం పది కిలోమీటర్లు మాత్రమే. కొన్ని సందర్భాల్లో అదీ అనుమానమే. ట్రాఫిక్‌లో వాహనాలు నడపడం కన్నా సిగ్నళ్ళ వద్ద వెయిటింగ్ అకారణంలో కిలోమీటర్ల కొద్దీ చుట్టూ తిప్పే యూటర్న్‌లతో ఈ దుస్థితి ఏర్పడుతుంది. భారీ ట్రాఫిక్ జామ్‌లకు తోడు కొత్తగా పుట్టుకొస్తున్న సిగ్నళ్ళు, జంక్షన్‌లను మూసేసి ఏర్పాటు చేస్తున్న యూటర్న్‌లతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నగరంలో గంటకు సగటున 20 నుంచి 25 కిలోమీటర్లకు వాహన వేగాన్ని పెంచినట్లు ట్రాఫిక్ ఉన్నతాధికారులు చెబుతున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. సిగ్నల్ ఫ్రీ పేరిట జంక్షన్‌లను మూసేసి యూటర్న్‌లను ఏర్పాటు చేశారు. వీటి వల్ల నగరంలో వాహనాలన్నీ సగటున కిలోమీటర్ ఎక్కువగా తిరుగుతున్నాయని అంచనా. రోజు 50 లక్షలకు పైగా వాహనాలు 50 లక్షల కిలోమీటర్‌లు అధనంగా తిరగాల్సి వస్తుంది. చిన్నా పెద్ద వాహనాలను కలిపి సగటున కిలోమీటర్‌కు రూ.5 ఖర్చు అని భావించినా, రూ.25 కోట్ల ఇంధనం యూటర్న్‌ల కారణంగా వృధా అవుతుందని వాహనదారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదాల పేరు చెప్పి తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా ఎంత నష్టం వాటిల్లుతోంది వంటి గణాంకాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. సిబ్బందిని నియమించడంతో పాటు వాహనదారులు తగిన జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని సూచిస్తున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ఒకరు అమీర్‌పేటలో పని చేస్తారు. బైక్‌పై వెళ్ళే దూరం సుమారు 15 కి.మీ ట్రాఫిక్ గణాంకాల ప్రకారం (20కి.మీ ప్రతి గంటకు) 45 నిమిషాల్లో చేరుకోవాలి. కానీ గమ్య స్థానం చేరేందుకు గంటన్నర పడుతోంది. దిల్‌సుఖ్‌నగర్ నుంచి బయలు దేరిన తరువాత ముసారాంబాగ్, చర్మాస్, నల్గొండ క్రాస్‌రోడ్, చాదర్‌ఘాట్ క్రాస్ రోడ్, ఉమెన్స్ కాలేజి, పుత్లీబౌలి, మొజంజాహి మార్కెట్, గాంధీభవన్, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, ఎర్రమంజిల్, పంజాగుట్ట, అమీర్‌పేట్ ఇలా సిగ్నల్స్ అన్నీ క్రాస్ చేయాల్సిందే. ప్రతి సిగ్నల్ వద్ద కనీసం 3 నిమిషాలు పడుతుంది. ట్రాఫిక్ అధికారుల లెక్కల ప్రకారం 45 నిమిషాలకు తోడు వెయిటింగ్ సమయం కూడా కలుపుకుంటే గంటకు 10 కిలోమీటర్లుగా మాత్రమే ప్రయాణించినట్లు అవుతుంది. కొన్ని సందర్భాల్లో మనం ఓ వైపు ఆగుతాం. ఎదురుగా ఉన్న బిల్డింగ్‌లోకి వెళ్ళాల్సి వస్తుంది. ట్రాఫిక్‌లో కిలోమీటర్ మేర ముందుకు ప్రయాణించి అక్కడ యూటర్న్ తీసుకొని మళ్ళీ కిలోమీటర్ వెనక్కి ప్రయాణం చేయాలి. దీనివల్ల సమయం, ఇంధనం వృధా. ఇలాంటి సమస్యను నివారించాలంటే కీలక ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లు క్రాస్ చేయడానికి సబ్‌వేలు, స్కైవేలు ఏర్పాటు చేస్తే కొంత మేలు. అయితే యూటర్న్‌ల వల్ల ప్ర మాదాలు తగ్గాయని పోలీసులు చెబుతున్నా రు.

**కొన్ని జంక్షన్‌లలో ఇలా :** నగరంలో 30కి పైగా సిగ్నల్స్ గంటల సమయాన్ని వృధా చేస్తున్నాయనడంలో అనుమానం లేదు. రేతిబౌలి, గాంధీభవన్, ఛాదర్‌ఘాట్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, హిమాయత్‌నగర్, చిక్కడపల్లి, అంబర్‌పేట చేనెంబరు, ఫీవర్ ఆస్పత్రి, ఉప్పల్, సికింద్రాబాద్, నేరేడ్‌మెట్, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, శాలిబండా, చాంద్రాయణ గుట్ట, సంతోషనగర్, సైదాబాద్, బహదూర్‌పురా, సోమాజిగూడ, బేగంపేట లాంటి ఒక్కో జంక్షన్లలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నారు. వీటి కారణంగా వాహనాల వేగం తగ్గిపోతుంది. అపోలో ఆసుపత్రి, ఫిలింనగర్ వైపు నుంచి జూబ్లీహిల్స్ వైపునకు వెళ్ళేందుకు పీవీఆర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న సిగ్నల్ వద్ద ప్రతి వాహదారుడు కనీసం 10 నిమిషాలు వేచి చూడాల్సిందే. బంజా రాహిల్స్, టీఆర్ఎస్ భవన్ వరకు ట్రాఫిక్ జాం అవుతోంది. అటోమేటిక్ సిగ్నల్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. కానీ వాహనదారుల సమస్యను పరిష్కరించలేక పోతున్నారు. మెహదీపట్నం నుంచి టోలీ చౌకీ, టోలీచౌకీ నుంచి మెహదీపట్నం వరకు వెళ్ళే వాహనదారుల సమస్యలు మరింత జటిలంగా ఉన్నాయి. మెహదీపట్నం నుంచి టోలీచౌకీ, టోలీ చౌకీ నుంచి లంగర్‌హౌజ్ వైపు వెళ్ళే వారు సాయంత్రం 4 గంటల తరువాత రాత్రి 10 గంటల సమయంలో జంక్షన్ దాటాలంటే కనీసం పది నిమిషాలు పడు తుంది. ఆలివ్ ఆసుపత్రి వద్ద దుస్థితి మరింత దుర్భరంగా ఉంది. నానల్‌నగర్ నుంచి లంగర్‌హౌజ్, గుడిమల్కాపూర్ వైపు నుంచి నానల్‌నగర్ వైపు వెళ్ళే వాహనదారుల క్యూ ఎప్పుడు చూసినా కిలోమీటర్ వరకు ఉంటుంది. దాంతో ద్విచక్ర వాహనదారులు ఎక్కువగా రాంగ్‌సైడ్ యూటర్న్ తిరగడానికి సైతం అనాసక్తి చూపుతూ డివైడర్‌లను ఎక్కించి మరీ క్రాస్ చేస్తుండటం కనిపిస్తుంది. కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డు నుంచి వచ్చేవారు కూకట్‌పల్లిలోని బాలాజీనగర్‌కు వెళ్ళాలంటే గతంలో ఆ కాలనీ ఎదురుగానే జంక్షన్ ఉండేది. మెట్రో కారిడార్ రావడం, ఇతర కారణాలతో జంక్షన్ మూసేసి సుమారు కిలోమీటర్ దూరంలో యూటర్న్ ఏర్పాటు చేశారు. వాహనదారులు అంత దూరం వెళ్ళి సుమారు కిలోమీటర్ తిరిగి రావాలి. చుట్టూ తిరగలేక చాలా మంది శివానంద రిహాబిటేషన్ హోం దగ్గర టర్నన తీసుకొని ప్రమాదమని తెలిసినా రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తున్నారు.

# మోడీవి విధ్వంసకర ఆర్థిక విధానాలు

### - ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మొట్టె నర్సింహా

**సైఫాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** కార్పొరేటర్ గద్దల కోసం ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధ్వంసకర ఆర్థిక విధానాలు పేదల జీవనోపాధిని ప్రణాళికాబద్దంగా నాశనం చేస్తున్నారని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మొట్టె నర్సింహా ఆరోపించారు. పేద ప్రజల జీవితాలను, జీవనోపాధిపై వారి హక్కులపై అత్యంత దారుణమైన దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక వ్యవస్థలో విధ్వంసంతోపాటు ఆందోళనకరమైన నిరుద్యోగగం, ఆదాయాల నష్టంతో సామాన్య ప్రజల బ్రతుకులు ఛింద్రం అయిపోతున్నాయని, ఆహార పదార్థాలు, ఇంధనం, విద్యుత్, ఔషధాలు ఇతర వినియోగాల ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని సామాన్యుల సంపాదనను ప్రభుత్వాలు దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. గురువారం ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆటోరిక్షా డ్రైవర్ యూనియన్ హైదరాబాద్ జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు. ఆటో, క్యాబ్, ట్రక్, ప్రైవేటు బస్సు సంఘటిత రంగంలో రవాణా కార్మికులకు ఎలాంటి చట్టబద్దమైన ప్రయోజనాలు అందటం లేదని విచారం వ్యక్తం చేశారు. ఈ వర్గానికి సామాజిక భద్రత చట్టం తీసుకురావాలని కోరారు. ఆటో డ్రైవర్లు ప్రజలకు రవాణా సేవలు అందించటంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న విషయాన్ని ప్రభుత్వాలు గుర్తించాలని, ఉద్యోగాలు దొరకక విద్యావంతులైన నిరుద్యోగులు ఉపాధి కోసం ఆటో రిక్షాలు తోలుతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటోడ్రైవర్లను అసంఘటిత కార్మికులుగా గుర్తించి సామాజిక భద్రత, పిఎఫ్, వైద్యబీమా కల్పించి ఆదుకోవాలని, అలాగే ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కమతం యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బిక్షపతియాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు జి.మల్లేష్, అధ్యక్షుడు ఎం.డి.ఉమర్ మాట్లాడుతూ, ఆటో మినిమమ్ చార్జి రూ. 40 నిర్ధారించి అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆటోడ్రైవర్లు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.డి.ఉమర్, ప్రధాన కార్యదర్శి ఆర్.మల్లేష్, ఉప ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య, కోశాధికారిగా ఎం.డి.ఫరూక్ నియమితులయ్యారు.



మాట్లాడుతున్న ఎన్.నర్సింహా

# డీఏవీ స్కూల్ రీఓపెన్

### - ఎలా తెరుస్తారంటూ తల్లిదండ్రుల ఆందోళన

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బంజారాహిల్స్ డీఏవీ పాఠశాల ఘటనలతో పాఠశాల గుర్తింపు రద్దు చేసిన విద్యాశాఖ..మళ్లీ పాఠశాలను తెరిచేందుకు అనుమతిచ్చింది. మిగిలిన విద్యార్థుల విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది విద్యా సంవత్సరం వరకు పాఠశాల తెరిచేందుకు అనుమతులు జారీ చేసింది. దీంతో గురురవారం ఉదయం 8 గంటలకు పాఠశాలను తెరిచారు. ఈ విషయం తెలుసుకున్న బాధిత చిన్నారి తల్లిదండ్రులు,, పాఠశాల వద్ద ఆందోళనకు దిగారు. సమాచారం లేకుండా పాఠశాలను తెరిచారంటూ పాఠశాల ఎదుట బైఠాయించారు. నిందితులకు శిక్ష పడే వరకు పాఠశాలను మూసే ఉంచాలని డిమాండ్ చేశారు. గత నెల 19న బంజారాహిల్స్‌లోని డీఏవీ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్న ఓ నాలుగేళ్ల చిన్నారిపై ప్రిన్సిపల్ డ్రైవర్ లైంగిక దాడి చేశాడు. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ మాధవితోపాటు డ్రైవర్ రజనీని పోలీసులు అరెట్టు చేశారు. బాధిత చిన్నారి తల్లిదండ్రులు, ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ సంఘాల నేతలు పాఠశాల అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరితే..విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాఠశాల గుర్తింపు తక్షణమే రద్దు చేయాలని డీఈవోకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇందులోని విద్యార్థులను వేరే స్కూల్‌లో చేర్పించేందుకు సన్నాహాలు చేశారు. అయితే మిగిలిన తల్లిదండ్రులు తమ పిల్లల చదువు మధ్యలో ఆగిపోకుండా ఉండాలంటే స్కూల్‌ను కొనసాగించాలని విద్యాశాఖ కమిషనర్ వద్ద తమ గోడును మొరపెట్టుకున్నారు. పాఠళశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు అందరితో సంతకాలు సేకరించి విద్యాశాఖకు పంపించారు. దీంతో విద్యాశాఖ పాఠశాలను ఈ ఏడాది వరకు పాఠశాల నిర్వహణకు అనుమతించింది. ఈ క్రమంలోనే పాఠశాలను రీఓపెన్ చేయడంతో తిరిగి వివాదస్పదమైంది.

## జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల జాక్ ప్రతినిధులు

**చార్మినార్, నవంబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాతబస్తీకి చెందిన ప్రైవేట్ విద్యాసం స్థల జాయింట్ యాక్షన్ ప్రతినిధులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మిక్స్‌డ్ ఆక్యుపెన్సీగా వర్గీకరించిన ప్రైవేట్ జూనియర్ కళాశాలకు అడ్మిషన్ అఫిలియేషన్ లాగిన్‌ను జారీ చేయాలని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని వారు మంత్రికి అంద జేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిత్తల్‌ను కలిసి జాక్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశా రు. ఈ కార్యక్రమంలో పాతబస్తీ ప్రైవేట్ విద్యా సంస్థల జాక్ ప్రతినిధులు ఫజర్‌ఉల్లా రెహ్మాన్ ఖుర్రం, మహ్దూమ్ అహ్మద్ హుస్సేన్, మహ్మద్ ఉస్మాన్, హైదర్ అలీ, మోసిన్, లుక్మాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**హైదరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** తిలక్‌నగర్ మహిళా మండలి ఆధ్వర్యంలో అంగన్‌వాడీలోని పేద పిల్లలకు స్థానిక కార్పొరేటర్ అమృత, మహిళా మండలి అధ్యక్షురాలు జయలక్ష్మి, కార్యదర్శి నిర్మల తదితరులు గురువారం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద పిల్లలు చలికి వణికిపోతున్నారని, ఈ విషయాన్ని గుర్తించిన మహిళా మండలి దుప్పట్లను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి ఉపాధ్యక్షురాలు ఉమారాణి, కోశాధికారి వసంత, సంయుక్త కార్యదర్శి వనజ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఇందిరానాగలక్ష్మి, రాజ్యలక్ష్మి, రమ, రత్న, లలిత, శ్యాంకుమారి, పప్పి తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లను పంపిణీ చేస్తున్న అమృత

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**హైదరాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** అంబర్‌పేటలోని జైస్వాల్ గార్డెన్‌లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రాన్స్‌కో ఎడిఇకి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధి బృందం అధ్యక్షుడు చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి.మధుసూదనాచారి, కోశాధికారి ఎం.అనీల్‌చారి, ఎడిఇకి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2-3-64/1/35, 2-3-64/1/78 వద్దగల విద్యుత్ సిమెంట్ స్తంభాలు వంగిపోయాయని దీనివల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జోక్యం చేసుకుని విద్యుత్‌పై వున్న చెట్టుకొమ్మలు తొలగించాలని విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, జైస్వాల్ గార్డెన్ కమ్యూనిటీ హాల్ వద్ద, ఛాయ్ బండివద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ వేయాలని వారు కోరారు.


ఎడిఇకి వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ బృందం

## పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

**అడ్డగుట్ట, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆధుకునేందుకు సేవా ట్రస్ట్‌లు ముందుకు రావడం అభినందనీయమని సికింద్రాబాద్ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, నాయకుడు బండ చంద్రారెడ్డిలు తెలిపారు. అడ్డగుట్టకు చెందిన బిజెపి నాయకులు నాగపూరి రాజు గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన భవిష్య సేవా ట్రస్ట్ లోగోను ఆయన ప్రారంభించారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమౌతున్న నిరుపేదలకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించేందుకు రాజు గౌడ్ భవిష్య సేవా ట్రస్ట్‌ను స్థాపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్రిష్ణమూర్తి, ప్రభుగుప్త, వీరన్న, కన్నాభిరామ్, హంసరాజ్, నందు, రాజేశ్వర్ రావ్, లల్లూ, మహేశ్, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎం సహాయనిధి వరం

## - మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**సంజీవరెడ్డి నగర్, నవంబర్ 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓ వరమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన చికిత్స పొందలేకపోతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద్బాంధవుడిగా ఆదుకుంటుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసంలో బల్కంపేటకు చెందిన హెచ్.బ్లెస్సికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 2.50లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అందజేశారు. బ్లెస్సి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడతు, నిమ్స్ హాస్పిటల్లో వైద్యుల్ని సంప్రదించగా పరీక్షలు నిర్వహించిన వైద్యులు మమోసైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి సహకారంతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్ళి చికిత్సకు సాయం అందించాలని కోరారు. మంత్రి శ్రీనివాస్‌యాదవ్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయాన్ని అందుకున్న బ్లెస్సి ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శేషుకుమారికి, మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట డివిజన్ టిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కూతురు నరసింహ, కట్టా బలరాం తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్

## లబ్దిదారుడికి ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

**సికింద్రాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త :** నిరుపేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని టీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు తెలిపారు. మల్లికార్జునస్వామి దేవాలయం ప్రధాన అర్చకుడు శివానంద స్వాముల కుమారుడు శరణ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించగా వైద్యం కోసం రూ. 2లక్షల 50వేలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన పత్రాలను వెంకటేషన్ రాజు లబ్దిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.


లబ్దిదారుడికి పత్రాలు అందజేస్తున్న వెంకటేషన్ రాజు

# ముషీరాబాద్‌లో డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

**ధర్నాచౌక్, నవంబర్ 3, ప్రభాతవార్త :** ముషీరాబాద్ నియోజకవర్గంలో నెలకొని ఉన్న డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. గురువారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్, ముషీరాబాద్ డివిజన్లలోని పలు ప్రాంతాలలో ఆయన ప్రభుత్వ అధికారులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజి, మంచినీటి పైప్ లైన్లను ఆధునీకరించి, ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. శివాలయం చౌరస్తావద్ద రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు. వెలగని వీధి దీపాలకు మరమ్మత్తులు చేయాలని, అవసరమైన ప్రాంతాలలో కొత్త దీపాలు ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ గీతాకుమారి, ఏఈ తిరుపతి, జలమండలి అధికారి నవీన్, టీఆర్ఎస్ నాయకులు బింగినవీన్, రెబ్బరామారావు, శ్రీధర్‌రెడ్డి, వంగల నర్సింగ్‌రావు, బల్ల ప్రశాంత్, ఎయిర్‌టెల్‌రాజు, రహీం, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

# ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు సహకరిస్తాయి

## - జంపనప్రతాప్

**కంటోన్మెంట్, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఆరోగ్య పరిరక్షణకు ఖోఖో క్రీడా ఎంతో ప్రముఖ్యమైందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. అరిగె రామస్వామి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 10 వరకు బోయిన్‌పల్లి కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్లు జంపన ప్రతాప్ తెలిపారు. ఆసక్తిగల ఖోఖో క్రీడాకారులు పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో 20 బాలబాలికల జట్లు పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నెషనల్ వెటరన్ క్రీడాకారుడుమర్రి లక్ష్మారెడ్డి, కార్యదర్శి ప్రభుకుమార్, ఖోఖో అసోసియేషన్ ప్రతినిధులు కిషోర్, కొండారెడ్డి, క్రిష్ణ, మట్‌పోర్ట్ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ సెడ్రక్ పాల్గొన్నారు.



## వీఎన్ఆర్‌విజేఐఈటీలో ఇండక్షన్ డే వేడుకలు

**నిజాంపేట్, నవంబర్ 3, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గురువారం ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఆహ్వాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజ్ఞాన జ్యోతి సంస్థ అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి జె.ఎస్ రావులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు సురేష్‌బాబు మాట్లాడుతూ నూతన విద్యార్థులతో మాట్లాడుతున్నప్పుడు తాను ఇంజనీరింగ్ చదువుతున్న రోజులు గుర్తొస్తున్నాయని, విద్య విద్యార్థులందని సమంగా చేసే గొప్ప సాధనమని, విద్యార్థి దశలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా తమ స్నేహితులందరు ఉన్నత స్థానాలను చేరుకున్నారన్నారు. అనంతరం జె.ఎస్ రావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల క్రమశిక్షణ అత్యంత ప్రధానమైన అంశమని తల్లిదండ్రులు, విద్యార్థులు గుర్తుంచుకోవాల్సిన అంశమని స్పష్టం చేశారు. తమ కళాశాలలో సీటు ప్రతిభ ఆధారంగానే లభిస్తుందని, మధ్యవర్తుల ద్వారా సాధ్యంకాదని, సీటుసంపాదించుకున్న ప్రతి విద్యార్థి ప్రతిభావంతులుగా ఎదగడానికి కళాశాల యాజమాన్యం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు కోడె దుర్గాప్రసాద్, కళాశాల సంచాలకుడు చెన్నకేశవరావు, నార్నె అజయ్, కళాశాల డీన్లు డా.కె అనురాధ, ఎ.శుభానందరావు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

# ఈ నెల 5న ఓయూలో ఘనంగా స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు

**తార్నాక, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఇనిస్టిట్యూట్ ఆఫ్ కల్చర్ అండ్ సోషల్ స్టడీస్ ప్రాణహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5న ఓ.యూలో గల పీజీఆర్ఆర్‌సీడిఈ ఆడిటోరియంలో స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ అండ్ ది ప్రొగెస్ అఫ్ డెమెక్రిసీ పేరుతో జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు కన్వీనర్ ప్రొ. జి.సత్యనారాయణ, కోకన్వీనర్ డా. పి. రమణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత ప్రభుత్వ ప్లానింగ్ కమీషన్ మాజీ సభ్యులు ప్రొ.సిహెచ్. హన్మంతరావు, గౌరవ అతిథులుగా ప్రశాంత్ భూషన్, మాజీ ఎంపీ.వినోద్‌కుమార్, ప్రొ. ఆనంద్‌కుమార్, ప్రొ. జి.సత్యనారాయణ, ప్రొ. మిషాముఖర్జితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్లు, విధ్యావేత్తలు, రిసర్చ్‌స్కాలర్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**నిజాంపేట్, నవంబర్ 3, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 14వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు గురువారం డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ కొబ్బరికాయతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రూ. 30లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్, వెంకటరాయనగర్ పార్కులో 20లక్షల రూపాయలతో మరుగుదొడ్డు, వాచ్‌మెన్ గది నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఈ అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, డీఈ సుధర్శన్, ఏఈ ధీరజ్, కార్పొరేటర్లు రాజేశ్వరి వెంగయ్యచౌదరి, రవికిరణ్, రంగరాయప్రసాద్, నాయకులు వెంగయ్యచౌదరి, ఆవుల జగన్‌యాదవ్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ధన్‌రాజ్‌యాదవ్

# అభివృద్ధే లక్ష్యం : కొలను లక్ష్మీబాల్‌రెడ్డి

**సంజీవరెడ్డి నగర్, నవంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశాల మేరకు సనత్‌నగర్ డివిజన్‌లోని ఆదిత్య నగర్ కాలనీలో గురువారం కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు కెరాఫ్ అడ్రస్స్ తెలంగాణ రాష్ట్రమని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి పదవులు ముఖ్యం కాదని పేద ప్రజలకు అండగా ఉండి సంక్షేమ పథకాలు వారికి అందించడమే టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, జెఇసాయి సందీప్, ప్రభాకర్‌రెడ్డి, ఖలీల్‌బేగ్, పుట్టాల శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, నీతిపూడి శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, సాయిబాబా, సమీవుల్లా, సూపర్వైజర్ అన్వర్, కోటేశ్వరరావు, జమీర్‌బేగ్, పురుషోత్తం, పద్మ తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపనలో పాల్గొన్న కొలను లక్ష్మీబాల్‌రెడ్డి

# అత్యంత వైభవంగా శ్రీశ్రీ జగద్ధత్రి మాత మహోత్సవాలు

**చార్మినార్, నవంబరు 3, ప్రభాతవార్త :** కార్తిక మాసం సందర్భంగా పాతబస్తీ ఘాన్సీ బజార్‌లోని గాయత్రీ భవనంలో గురువారం బెంగాలీ యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా శ్రీశ్రీ జగద్ధత్రి మాత మహోత్స వాలు జరిగాయి. ఘాన్సీ బజార్, కోకరివాడి, షక్కర్‌కోట, ఝూలా, ఆనంద్‌గల్లీ, చార్‌కమాన్, ఘాన్సీబజార్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది బెంగాలీలు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నర్సింహ్మా

## కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

**కంటోన్మెంట్, నవంబర్ 3, ప్రభాతవార్త :** కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైయ్యాయని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.నర్సింహ్మా ఆరోపించారు. గురువారం బోయిన్‌పల్లి మార్కెట్ హమాలీ యూనియన్ కార్యాలయం వద్ద హైదరాబాద్ జిల్లా ఏఐటియుసి 17వ మహా సభల గోడ పత్రికను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు ఎం.ఎల్లయ్య, డి.బుచ్చయ్య, కొమురయ్య, రాజయ్య, రాజు, లింగం తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు పథకం దేశానికే ఆదర్శం


కార్యక్రమంలో పాల్గొన్న వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**చిక్కడపల్లి, నవంబరు 3, ప్రభాతవార్త :** దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని టిఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దళితబంధు కింద రామ్‌నగర్ డివిజన్ హరినగర్ ప్రాంతానికి చెందిన సాలమ్మ మంజూరైన వాహనాన్ని అందించే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమం టిఆర్ఎస్ సీనియర్ నేతలు సిరిగిరి శ్యామ్, సత్యనారాయణ, అరుణ్, వెంకటేష్, శివ, రాజు, కల్పన తదితరులు పాల్గొన్నారు. ఆర్థికంగా వెనుకబడి పేదరికంలో ఉన్న అణగారిన దళితుల సమగ్రాభివృద్ధి కోసం కెసిఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ పథకాన్ని తెలంగాణలో ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.

# చలి తీవ్రతకు వణుకుతున్న జనం

**ఖైరతాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** రాజధాని నగరంలోని హుస్సేన్ సాగర్ తీరానికి ఆనుకుని ఉన్న బస్తీలు, కాలనీలు, ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు ఇటీవల కాలంగా చలి తీవ్రకు జనం వణికిపోతున్నారు. క్రితం కురిసిన వర్షాలు, వాతావరణంలో ఒక్కసారిగా మార్పుతో చలి తీవ్రత మరింత అధికమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, తెల్లవారుజామున, సాయంత్రం రాత్రుల సమయంలో చలి తీవ్రతను వారు అధికంగా ఉందని, గతంలో కన్నా మరింత ఎక్కువగా ఉందని చెబుతున్నారు. ఇప్పుడే ఇలాంటి తీవ్రత ఉంటే ఇక రాబోయే రోజులెలా ఉంటాయోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు జాగ్రత్త పడాలని వైద్యులు సూచిస్తున్నారు.

# అభివృద్ధిపనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న సురేఖ ఓంప్రకాష్‌బిస్వా

**గన్‌ఫౌండ్రి, నవంబర్ 3, ప్రభాతవార్త :** ప్రజలకు నిరంతరం అందుబాటులో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని గన్‌ఫౌండ్రి డివిజన్ బిజెపి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బిస్వా అన్నారు. గురువారం డివిజన్‌లో అభివృద్ధి పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అంచెలంచెలుగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

**నిజాంపేట్, నవంబర్ 3, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారులు, కాలనీ, బస్తీలలోని రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, రహదారులపై ప్రయాణీకులు, వాహనదారులు తిరిగే పరిస్థితిలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అద్వాన్నంగా ఉందని, రహదారులపై డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్నాయని, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎస్ఎన్డీపీ పనులు పూర్తయిన ప్రజల సమస్యలు మాత్రం తీరలేదని, అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు, ప్రభుత్వ భూమి కబ్జాలకు గురవుతున్నా వాటిని కాపాడడంలో విఫలమైన కమిషనర్ వంశీకృష్ణ భాధ్యతవహించాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం కార్పొరేషన్ వసూలు చేస్తున్న ఇంటిపన్నులో రూ.200లు అదనంగా కార్పొరేషన్ పరిధిలో ఒక్క గ్రంధాయలం కూడా లేని గ్రంధాలయ నిర్వహణకు ప్రజల నుంచి వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, ఏఐటీయూసి నాయకులు హరినాథ్, ప్రవీణ్, డిలేశ్వర్‌రావు, చెన్నారెడ్డి, రాజయ్య, ఆశియాదయ్య, కె.మల్లయ్య, ఇమామ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


నిరసన చేపడుతున్న ఉమామహేష్

## ఇద్దరు మహిళలతో సహా పిల్లలు అదృశ్యం

**జియాగూడ, నవంబర్ 3, ప్రభాతవార్త :** జియాగూడలో ఇద్దరు వివాహితలు తమ ముగ్గురు చిన్నారులతో కలిసి అదృశ్యమయ్యారు. ఈ సంఘటన కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సాయిశ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం. మహారాష్ట్రకు చెందిన నీలేష్ విజయ్‌కుమార్‌జాదు జియాగూడ సాయిదుర్గానగరంలో నివాసముంటున్నారు. ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతని భార్య ఆర్తిజాదు(24), కూతురు రిషిక ఉన్నారు. ప్రక్కనే ఇంట్లో నివాసముంటున్న ఆటో డ్రైవర్ బాలు భార్య అశ్విని(22), కొడుకు ఆర్యన్(3), అముల్ చిన్నారి ఉంది. కాగా మంగళవారం ఆర్తిజాదు భర్తకు ఫోన్‌చేసి పురానాపూల్‌లోని బ్యాంకుకు వెళ్లున్నామని, చెప్పి ప్రక్కనే నివాసముంటున్న అశ్విని ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుంచి బయలుదేరారు. తిరిగి ఇంటికి రాలేదు. విధులు ముగించుకుని రాత్రి ఇంటికి వచ్చిన నీలేశ్ జాదుకు భార్య కనబడలేదు. ప్రక్కనే ఉంటున్నబాలు భార్య అశ్విని భార్యతో సహా ముగ్గురు చిన్నారులు కనబడపోవడంతో చుట్టుప్రక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. పోలీసులు సాయిదుర్గానగర్ నుంచి ప్రధాన రహదారిరోడ్డులో సిసికెమెరాలను పరిశీలించగా ఓక్యాబ్‌లో వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

**బేగంబజార్, నవంబర్ 3, ప్రభాతవార్త :** మునుగోడు నియోజకవర్గంలో ఓటమి భయంతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్ ఆరోపించారు. గురువారం అబిడ్స్ చౌరస్తాలో జిల్లా బిజెపి నాయకులు, కార్పొరేటర్లతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచారం ముగిసిన తరువాత మంత్రులు, నాన్‌లోకల్ నాయకులు నియోజకవర్గాన్ని వదిలి రావాల్సి ఉండగా, టిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రులు, నాన్‌లోకల్ నాయకులు నియోజకవర్గంలో తిష్టివేసినట్లు దుయ్యబట్టారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మునుగోడు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్‌కు ఓటమి తప్పదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు రాకేష్‌జైస్వాల్, డాక్టర్ సురేఖ,దళిత మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిస్వా, కృష్ణలతోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నిరసనలో పాల్గొన్న వి.పాండుయాదవ్

## కవితాలోకాన కల్పవల్లి దేవులపల్లి కృష్ణశాస్త్రి

### - తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**చిక్కడపల్లి, నవంబరు 3, ప్రభాతవార్త :** కవితాలోకాన కల్పవల్లి దేవులపల్లి కృష్ణశాస్త్రి అనితెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఎందరోమ హానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా సుప్రసిద్ద సాహితీవేత్త దేవులపల్లి కృష్ణశాస్త్రి జయంతి సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ కృష్ణశాస్త్రి రాసేగేతాలు పాఠకులను తన్మయిత్వంలో మునిగితేలేలా చేస్తుందన్నారు. తెలుగు కవిత్వలోకాన కృష్ణశాస్త్రి ప్రముఖ అధ్యాయమని, తెలుగు సినిమా రంగాన ఆయన పాటలు జగద్విఖ్యాతం అని అన్నారు. మహాకవి శ్రీశ్రీ సైతం 'నేను కృష్ణశాస్త్రి కవితాశైలిని అనుకరించేవాడిని' అని పేర్కొనడం విశేషమన్నారు. కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, జీవిఆర్ ఆరాధన సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, కేంద్ర సంగీత నాటక అకాడమి సభ్యురాలు డాక్టర్ ఎస్‌పి.భారతి, బృందావనం సంస్థ అధినేత సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

# రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం

**జీడిమెట్ల :** కారు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌కు చెందిన దిలీప్ ఎలక్ట్రీషియన్‌గాపని చేసుకుంటూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. గురువారం ఉదయం దిలీప్ తన కుటుంబంతో కారులో ప్రయాణిస్తుండగా సంగారెడ్డి కన్సన్‌పల్లి గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టడంతో దిలీప్,వినోద భార్యాభర్తలతో పాటు కుమార్తె సుప్రతిక, మనమరాలు కాంతి(2) అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# దివ్యాంగులకు నిరాశ నిస్పృహాలు కాదు ఆత్మనిర్భరత అవసరం

## - తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**రవీంద్రభారతి, నవంబరు 3, ప్రభాతవార్త :** సమాజంలో దివ్యాంగులపట్ల సానుభూతి కాకుండా న్యాయం, వారి చట్టాల అమలు, సమాన అవకాశాలు కల్పించే విధంగా ప్రతీఒక్కరూ కృషిచేస్తూ అహర్నిశలు అండగా ఉండాలని, అలాగే దివ్యాంగులు కూడా న్యూనతాభావాన్ని విడనాడి నిరాశ నిస్పృహాలకు లోనుకాకుండా ఆత్మనిర్భరత, స్థయిర్యంతో విద్యనే ఆయుధంగా కష్టాలను అధిగమిస్తూ పట్టుదల, స్వశక్తే ముక్తిగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సూచించారు. తన జీవితాంతం దివ్యాంగులకు ఎప్పటిలాగే అన్నిరకాల సహాయసహకారాలు అందిస్తానని చెబుతూ వికలాంగుల పిలుపు మాసపత్రిక 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సహించాలన్న ధ్యేయంతో గత ఏడేళ్లుగా ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీలలో అత్యున్నత మార్కులు సాధించిన దివ్యాంగ విద్యార్థి, విద్యార్థినులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయడం, నగదు బహుమతి అందజేయడం హర్షదాయకమని నిర్వాహకుడు వికలాంగుల పిలుపు మాసపత్రిక సంపాదకుడు కొల్లి నాగేశ్వరరావు సేవలను ఎంతగానో అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో వికలాంగుల పిలుపు మానపత్రిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో గురువారం ఉదయం కొల్లి నాగేశ్వరరావు సభాధ్యక్షతన జరిగిన దివ్యాంగుల ప్రతిభా అవార్డ్స్-2022 ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులుగా అశ్విని గ్రూప్స్ చైర్మన్ బి.సిహెచ్. వి.(అశ్వి ని)సుబ్బారావు దంపతులు, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, గౌరవ అతిథులు బి.అశోక్‌కుమార్, ఎం.భీమ్‌రెడ్డి, సునీల్‌మో హన్, ఉమర్‌ఖాన్, సురేష్‌కుమార్, వి.ఆర్.శ్రీనివాస్, నీరజ తదితరులతో కలిసి ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీలలో అత్యున్నత మార్కులు సాధించిన దివ్యాంగ విదార్థి, విద్యార్థినులు 20మం దికి దివ్యాంగ ప్రతిభా అవార్డ్స్‌ను ప్రదానంచేసి శుభాశీస్సులు అందజేయగా దేవనార్ ఫౌండేషన్, శ్రీవిద్య దివ్యాంగ ప్రత్యేక పాఠశాల, ఆంధ్రమహిళాసభ దివ్యాంగ విద్యార్థుల ప్రతినిధులను అశ్విని సుబ్బారావు భార్య ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా వెయ్యి రూపాయల నగదు బహుమతిని అందజేసి దివ్యాంగ విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దడానికి చేస్తున్న వారి నిస్వార్థ విశేషకృషిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రసం గించిన వక్తలు దివ్యాంగులకు ఎల్లకాలం తమవంతు సహాయసహకారాలు అందిస్తామని భరోసానిచ్చారు.


నగదు బహుమతితో సత్కరిస్తున్న అశ్విని సుబ్బారావు దంపతులు, కె.వి.రమణాచారి, దైవజ్ఞశర్మ, కె.నాగేశ్వరరావు

## రాజీ ద్వారానే సమస్యలకు పరిష్కారం : న్యాయమూర్తి హరికృష్ణ భూపతి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి హరికృష్ణ భూపతి

**ఎల్.బి.నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** ఇరువర్గాలు రాజీ పడడం ద్వారానే కేసులు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరికృష్ణ భూపతి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో గురువారం హరికృష్ణ భూపతి, మెట్రో పాలిటన్ సెషన్ జడ్జ్ ఆర్.తిరుపతి ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ కంపెనీలు, చిట్ ఫండ్ కంపెనీలు, వివిధ బ్యాంకులు, ఇన్సూరెన్స్ న్యాయవాదులతో ఈనెల 12న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసంస్థ పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. తమ పెండింగ్ కేసులను ఇరుపక్షాలతో రాజీమార్గంలో వెళ్లి కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. తద్వారా సమయము, డబ్బు ఆదా అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రెండవ అదనపు న్యాయమూర్తి శ్రీనివాస్ చారి, రంగారెడ్డి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ పి. శివరాం ప్రసాద్, రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. శ్రీదేవి పాల్గొన్నారు.

## ఓపెన్ స్పేస్ జోన్‌ను రెసిడెన్షియల్ జోన్ గా మార్చాలి : పవన్‌కుమార్



మంత్రి కేటీఆర్‌కు పంపిన లేఖను చూపిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త :** ఓపెన్ స్పేస్ జోన్ రెసిడెన్షియల్ జోన్‌గా మార్చి మధ్యతరగతి ప్రజల ఇబ్బందిని తొలగించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు గురువారం లేఖ రాశారు. ఉప్పల్ మండలం కొత్తపేట గ్రామంలోని సర్వేనెంబర్ 102, 115, 116, 118, 119, 120, 121, 122, 106, 107, 108, 109 కి సంబంధించి ఓపెన్ స్పేస్ జోన్‌ను రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని, సుమారు 400 మంది ప్లాట్ ఓనర్లు 1996–97వ సంవత్సరంలో శ్రీరామలింగేశ్వరకాలనీ గ్రామ పంచయతి లేఅవుట్‌లో ప్లాట్లను కొనుగోలు చేశారని లేఖలో పేర్కొన్నారు. జిహెచ్ఎంసి రెసిడెన్షియల్ జోన్‌గా అనుమతి ఇవ్వడంతో ప్లాట్ యజమానులు ఇళ్లను నిర్మించారని, ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు, మంచినీటి ఛార్జీలు చెల్లిస్తున్నారని, అయితే పైన పేర్కొన్న సర్వే నెంబర్ల భవనాల అనుమతులను జిహెచ్ఎంసి తిరస్కరించడంతో యజమానులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులపై నిషేధం కారణంగా కొత్త రీరిజిస్ట్రేషన్లకు అనుమతి నవ్వించకపోవడంతో ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతోందని వివరించారు. ప్రజలు, ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా ఓపెన్ స్పేస్ జోన్‌ను త్వరగా రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని మంత్రి కేటీఆర్ ను అభ్యర్థించారు. కేటీఆర్ గత ఎన్నికలలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

## అర్ధరాత్రి దాటిన తర్వాత పాన్‌షాపులు తెరిచి ఉంటే కేసులు తప్పవు -కాంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ కిషోర్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ ఆనంద్ కిషోర్

**సైదాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** నిర్దేశిత సమయాన్ని మించి దుకాణాలను తెరిచి ఉంచితే కేసులు తప్పవని కాంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ వి.ఆనంద్ కిషోర్ అన్నారు. కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాన్ షాపుల నిర్వాహకులతో బుధవారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత పాన్‌షాపులు తెరచి ఉంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

**పాన్‌షాపు నిర్వాహకుడికి జైలు శిక్ష...** అర్ధరాత్రి దాటి తర్వాత కూడా హాఫీజ్ బాబానగర్‌కు చెందిన మహ్మద్ అజ్మతుద్దీన్ పాన్‌షాపును నిర్వహిస్తుండడంతో అతనిపై కాంచన్‌బాగ్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడికి న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్షను విధించినట్లు పోలీసులు తెలిపారు.

## యాప్రాల్ సాయికృపా కాలనీలో డ్రైనేజీ పనుల ప్రారంభం : ఉపేందర్‌రెడ్డి



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సూచనల మేరకు గురువారం నియోజకవర్గ పరిధిలోని నేరెడ్‌మెట్ డివిజన్ యాప్రాల్ సాయికృపా కాలనీలో డ్రైనేజీ పనులను టిఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, సంబంధిత అధికారులతో కలపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ ప్రజలకు ఇబ్బందులు రాకుండా డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను తనకు తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి తనవంతు బాధ్యత నిర్వర్తిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ నాయక్, నాయకులు మహేష్, రాజు, రమేష్, శివ, నవనీత, రమాదేవి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులపై చర్యలు



విద్యుత్ వినియోగదారుల నుంచి పిర్యాదుల స్వీకరిస్తున్న సిజిఎం కె.సాయిబాబా, ఎస్ఇ రాముడు ఇతర అధికారులు

**ఉప్పల్, నవంబరు 3 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిజిఎం కె.సాయిబాబా, హబ్సిగూడ ఎస్ఇ రాముడు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ ఎస్ఇ కార్యాలయం ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలపై సుమారు 15కు పైగా ఫిర్యాదులు వచ్చాయని, వీటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉప్పల్ భగాయత్ ఫేజ్ -2లో కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం లేదని, విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయింపు, ఇతర సమస్యలు ఉన్నాయని తెలిపారు. స్థలం అప్పగిస్తే అందులోనే కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలుప్రాంతాలనుంచి విద్యుత్ తీగలు తొలగించాలని, ట్రాన్స్‌పార్మర్లకు రక్షణ చర్యలు తీసుకోవాలని విజయపురికాలనీ సంఘం అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, తెల్కల మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డిలు ఫిర్యాదు చేశారు. ఉప్పల్ అన్నపూర్ణనగర్‌కాలనీలో రద్దీసమయంలో విద్యుత్ ట్రిప్‌అవుతుందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురిని నుంచి ఫిర్యాదులు స్వీకరించి అప్పటికప్పుడే సమస్యలు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డిఇ ఎం.సూర్యనారాయణ, ఆపరేషన్స్ ఎస్ఎఇ కె.హనుమ, హబ్సిగూడ డిఇ సాయిప్రసాద్, డిఇ కన్‌స్ట్రక్షన్ జి.సత్యమ్మ, ఎంఆర్‌టి డిఇ ఎ.వెంకటేశ్వర్లు, డిఇ లైన్స్ స్వామి, రాఘవేంద్ర, ఉప్పల్ ఎడిఇ బాలకృష్ణ. పలువురు విద్యుత్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ జోడో సఫలం కావాలని రాహుల్‌కు హరహర మహదేవ చిత్రపటం అందజేత

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** దేశ సమైక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో పాదయాత్ర చేస్తున్న ఎఐసిసి అగ్రనేత రాహుల్ యాత్ర నిరాటకంగా కొనసాగాలని ఆశిస్తూ మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చిగిరింత దయాసాగర్‌రెడ్డి హరహర మహాదేవ చిత్రపటాన్ని రాహుల్ గాంధీకి బహూకరించారు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో సాగిన భారత్ జోడో యాత్రలో పాల్గొన్న దయాసాగర్‌రెడ్డి రాహుల్‌తో పాదయాత్ర చేసి ప్రత్యేక చిత్రపటాన్ని అందజేశారు. కాగా హిమాలయాల్లో కొలువు దీరిన శివుడిని రాహుల్ పూజిస్తున్నట్లుగా ఉంది విశేషంగా ఆకర్షించిన ఈ చిత్రపటానికి సంబంధించిన ఫోటోను ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌లు తమ సోషల్ మీడియాలో పోస్టు చేయడం విశేషం.

## మీర్‌పేట్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అనుమతి లేని అక్రమ కట్టడాలపై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పట్టణ ప్రణాళిక టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటైంది. ప్రభుత్వ ఆదేశాలు, రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ కమీషనర్, సంచాలకుని సూచనల మేరకు పట్టణాల్లో అక్రమ నిర్మాణాలపై తీసుకునే చర్యల్లో భాగంగా టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ బృందానికి కన్వీనర్‌గా టిపిఓ పి.దేవానంద్, కోఆర్డినేటర్‌గా కార్పొరేషన్ మేనేజర్ ఎన్.వెంకట్‌రెడ్డి, సభ్యులుగా జూనియర్ అసిస్టెంట్ ఎం.నర్సింహ, వార్డు ఆఫీసర్ కె.మహేష్, ఎలక్ట్రీషియన్లు వి.రమేష్‌రెడ్డి, ఎం.శంకరాచారిలు నియమితులయ్యారు.

## బిఎస్‌పిలో పని చేయడానికి వస్తున్న యువత

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో తెలంగాణరాష్ట్రంలో యువత బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి స్వచ్ఛందంగా పని చేయడానికి ముందుకు వస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ వెల్లడించారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ తరపున ఇంఛార్జిల్లో ఒకరిగా పని చేసిన ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు ఏ పార్టీకి లేని విధంగా దాదాపు 40 మంది యువతులు బిఎస్‌పి బూత్ ఏజెంట్స్‌గా పని చేశారన్నారు. దీనినిబట్టి పార్టీ పట్ల యువతీ యువకులు సానుకూల దృక్పథంతో ఉన్నట్లు అర్థం అవుతున్నదని ఆయన వెల్లడించారు. ముమ్ముందు మహేశ్వరం నియోజకవర్గంతో పాటు అన్ని నియోజకవర్గాల్లో బిఎస్‌పి ప్రభావం ఉంటుందని గుడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## బాల్‌రెడ్డికి ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి పరామర్శ



టిఆర్ఎస్ నేత బాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బేతి తదితరులు

**ఉప్పల్, నవంబరు 3 ప్రభాతవార్త :** హయత్‌నగర్‌లో కత్తిపోట్లకు గురైన చిలుకానగర్ డివిజన్ టిఆర్ఎస్ నేత ఆకిటి బాల్‌రెడ్డిని గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పరామర్శించారు. గత ఐదు రోజుల క్రితం హయత్‌నగర్‌లో జరిగిన గొడవలో ఆకిటి బాల్‌రెడ్డి కత్తిపోట్లకు గురై ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డితోపాటు, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, పిట్టల నరేష్, జెల్లి మోహన్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, కొంపల్లి రవీందర్, తిరుమలేష్ తదితరులు ఆకిటి బాల్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. బాల్‌రెడ్డి త్వరగా కొలుకుని తిరిగి పార్టీ కోసం తన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మునుగోడులో బీజేపీ గెలుపుతో కేసీఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం



ఓటర్లకు స్వాగతం పలుకుతున్న బీజేపీ కార్పొరేటర్లు

**హయత్‌నగర్,అక్టోబరు 3 ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికలను పురస్కరించుకుని ఓటువేసేందుకు నగరం నుంచి వెళ్తున్న ఓటర్లకు పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మ ఆలయం వద్ద భాజపా కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, నాయకులకు స్వాగతం పలుకుతూ బీజేపీకి ఓటువేసి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నయా నిజాం కేసీఆర్ నిరంకుశ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని, మునుగోడులో బీజేపీ గెలుపుతో దానికి నాంది పలికేందుకు ఓటర్లు ఉత్సాహంతో తరలి వెళ్తున్నారని తెలిపారు.

## బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ మూసారంబాగ్‌లో బిజెపి ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, సురేందర్‌రెడ్డి తదితరులు

**మలక్‌పేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టు, పోలీసులు వ్యవస్థ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ బిజెపి భాగ్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో మూసారాంబాగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ మునుగోడులో పోలీసులు టిఆర్ఎస్ పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధ్యక్షుడ బండి సంజయ్‌ని అరెస్టు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, నాయకులు వేమూరి కోటేశ్వరరావు, రాజుముదిరాజ్, ఎల్‌బి శాస్త్రి, మోహన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, నందు, రమణ్‌సింగ్, గజానంద్, శ్రీనివాస్, కొప్పుల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలని చైర్మన్ వినతి



అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న కప్పాటి పాండురంగారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో నూతన గ్రంథాలయాల నిర్మాణంకోసం అవసరమయ్యే స్థలాలను కేటాయించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కోరారు. ఈ మేరకు గురువారం ఆయన కలెక్టరేట్‌లో జైన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలోని శేరిలింగంపల్లి, కందుకూరులలో సంస్థ స్వంత నిధులతో గ్రంథాలయాలను నిర్మించదలిచాయమనీ ఈ నేపథ్యంలో స్థలాలను కేటాయించాలని విజ్ఞప్తిచేశారు.కాగా తమ వినతికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత తహశీల్దార్‌లతో మాట్లాడి స్థల పరిశీలన చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి మనోజ్‌కుమార్, సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీబిన్ సిటిగా రామంతాపూర్ : బండారు శ్రీవాణి



ఫ్రీ బిన్ సిటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, నవంబరు 3 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్‌ను ఫ్రీ బిన్ సిటీగా తీర్చిదిద్దేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రామంతాపూర్ ఇందిరానగర్‌లో ఫ్రీబిన్ సిటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ర్యాలీ ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీవాణి మాట్లాడుతూ డివిజన్‌లో చెత్తను విధిగా రిక్షాలలో వేయాలని, ఫ్రీ బిన్ సిటిలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ ఇండ్లల్లో చెత్తను చెత్త రిక్షాలకు అందజేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, అధికారులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్, కేటీఆర్‌పై ఫిర్యాదు : కార్పొరేటర్ శ్రీవాణి

**ఎల్.బి.నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త :** అత్యున్నత స్థానంలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఇతర జాతీయ రాష్ట్ర బిజెపి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్‌ల పై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్ తెలిపారు. ట్విట్టర్ టిల్లు అంటే దుర్భాషలాడడం అయినప్పుడు ప్రధాని, కేంద్ర మంత్రులపై నోటికొచ్చినట్లు మాట్లాడిన కేసీఆర్, కేటీఆర్ లను ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వకుండా కేసులు పెట్టారని కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన భయపడే ప్రసక్తి లేదని తెలిపారు. భారత ప్రధానిని గౌరవించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సైబర్ క్రైమ్ పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ప్రశ్నించే బిజెపి వారిపై కేసులు పెడుతున్న పోలీసులు టిఆర్ఎస్ నాయకులు బూతులు మాట్లాడుతుంటే ప్రశంసిస్తారా అని ప్రశ్నించారు.

## మునుగోడు ఓటర్లకు బిజెపి స్వాగతం

**ఎల్.బి.నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికలకు నగరం నుంచి బయలుదేరుతున్న ఓటర్లను ప్రసన్నం చేసుకొని బిజెపికి మద్దతు పలకాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు స్వాగతం పలికారు. గురువారం మునుగోడు ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నగర శివారు ప్రాంతంలో జాతీయ రహదారి పక్కన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నిలబడి బిజెపిని గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్ యాదవ్, కొత్తపేట, చైతన్యపురి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు నాయకోటి పవన్ కుమార్, రంగానరసింహ గుప్త, కొప్పుల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెన్సార్ బోర్డ్ సభ్యునిగా ఉపేందర్ గుప్తా

**ఎల్.బి.నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త :** కొత్తపేటకు చెందిన సామజిక సంఘ సంస్కర్త, బీజేపీ నాయకుడు డాక్టర్ మొగుల్లపల్లి ఉపేందర్ గుప్తా కేంద్ర ప్రభుత్వం సెన్సర్ బోర్డు సభ్యునిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ గుప్త మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో కేంద్ర ప్రభుత్వం రోడ్డు సభ్యునిగా నియామకం చేశారని వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా తాను నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు.

## హిందూ స్మశానవాటిక అభివృద్ధికి చర్యలు : చేతన

**ఉప్పల్, నవంబరు 3 ప్రభాతవార్త :** హబ్సిగూడడివిజన్ పిఅండ్‌టి కాలనీలోని హిందూ స్మశానవాటిక అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పిఅండ్‌టి కాలనీలోని హిందూ స్మశానవాటిక అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఒయు విసి రవీందర్, మున్సిపల్ డిఇ చందన తదితరులతో కలిసి స్మశానవాటికలో చేపడుతున్న పనులను పరిశీలించారు. స్మశానవాటికలో మౌళికసదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్మశానవాటికలో నీటిసౌకర్యం, ఇతరఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు.

## భారత్ జోడో ప్రేరణతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవానికి కృషి: మేయర్ పారిజాత



రాహుల్ గాంధీతో పాదయాత్ర చేస్తున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త:** రాహుల్ భారత్ జోడో యాత్ర ప్రేరణతో మహేశ్వరం నియోజకవర్గంలో తాము కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రయత్నిస్తామని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు చిగిరింత పారిజాత నరిసింహారెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలో జరిగిన యాత్రలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రాహుల్‌తో కలిసి భారత్ జోడో పాదయాత్ర చేయడం గొప్ప అనుభూతినిచ్చిందని అన్నారు. కాగా రాహుల్ భారత్ జోడో యాత్రలో పారిజాత నాయకత్వంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతా నాయుడు, బాల్‌నింగని జంగయ్య, తూళ్ళ నరహరిగౌడ్, టేకుల సుధాకర్‌రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, తూళ్ళ సునీత గౌడ్, పెద్దబావి మౌనికారెడ్డి, సుభాన్ యాదవ్, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## స్వంత నిధులతో ప్రైవేట్ టీచర్లకు గౌరవ వేతనాలు అందజేత : బండారి లక్ష్మారెడ్డి



ప్రైవేట్ ఉపాధ్యాయులకు గౌరవ వేతనం అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి

**నాచారం, నవంబర్ 3 ప్రభాతవార్త :** మల్లాపూర్‌లోని ప్రభుత్వం పాఠశాలలో పనిచేసే ప్రైవేట్ టీచర్లకు సొంతనిధులతో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి గురువారం గౌరవ వేతనాలను అందజేశారు. ఉపాధ్యాయుల కొరతకారణంగా విద్యార్థులు చదువులో వెనకబడిపోతున్నారు. ఈ విశయాన్ని తెలుసుకున్న బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్,టీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి స్పందించి టీచర్లకు ప్రతి నెల సొంత నిధులతో గౌరవ వేతనాలను అందజేస్తున్నారు. కార్యక్రమంలో ప్రైవేట్ ఉపాధ్యాయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తాం : డిఇ హనుమంతరెడ్డి




వినియోగదారులనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఇ హనుమంతరెడ్డి

**మలక్‌పేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని అస్మాన్‌ఘడ్ విద్యుత్ శాఖ డిఇ హనుమంతరెడ్డి, ఎడిఇ రాజేంద్రరెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేట అస్మాన్‌ఘడ్ విద్యుత్ కార్యాలయంవద్ద నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల కార్యక్రమంలో వారు ఎదుర్కుంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వెంటనే వారు స్పందించి తగిన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇలు సత్యనారాయణ, ప్రీతి, సబ్ ఇంజనీర్లు వరుణ్, శ్రీకాంత్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న ఉచిత కంటి వైద్య శిబిరం

**ఎల్.బి.నగర్, నవంబర్ 3 ప్రభాతవార్త :** కంటి సమస్యతో బాధపడుతున్న కొత్తపేట, ఆర్ కే పురం డివిజన్ ల కాలనీ వాసులకు ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు కొత్తపేట లైన్స్ క్లబ్ జిల్లా హెల్త్ కేర్ చైర్మన్ డాక్టర్ బి.విజయరంగా తెలిపారు. శిబిరంలో కంటి వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా అద్దాలపంపిణీ, ఉచిత కాట్రాక్టు ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. శ్రీ సాయి శ్రీనివాస మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ కొత్తపేట, స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిబిరం జరుగుతుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తపేట పెర్మనెంట్ ప్రాజెక్ట్స్ సెంటర్ ఆర్కె పురం డివిజన్ సౌభాగ్యపురం కాలనీలో 13వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. సాధూరాం కంటిఆసుపత్రి దోమలగూడ, భాగ్యలత కంటి ఆసుపత్రి హయత్ నగర్ పర్యవేక్షణలో జరిగే శిబిరాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెన్నకేశవరెడ్డిని గెలిపించండి: జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్



సమావేశంలో మాట్లాడుతున్న పిటిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్

**సైదాబాద్, నవంబరు 3 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో హైద్రాబాద్–మహబూబ్‌నగర్–రంగారెడ్డి జిల్లాల పిఆర్‌టియు టిఎస్ అధికారిక అభ్యర్థి గుర్రం చెన్న కేశవరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని జిల్లా అధ్యక్షుడు కన్నయ్య గారి గోవర్ధన్ పిలుపునిచ్చారు. పిఆర్‌టియు టిఎస్ సరూర్‌నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో చంపాపేటలోని జడ్పిహెచ్ఎస్‌లో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని కోరారు. సిపిఎస్ రద్దు కోసం, హెల్త్‌కార్డుల సాధనకు, పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్ తదితర సమస్యల పరిష్కారం కోసం పిటిఆర్‌టియు టిఎస్ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్లు, నవీన్, జహంగీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.